
మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

పిల్లాయిపల్లిలో ఘనంగా కాటమయ్య బోనాలు

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 24 : మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో శనివారం కాటమయ్య బోనాల పండుగను ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు బోనాలతో ర్యాలీగా ఆలయానికి వెళ్లి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు బందారపు సుమలతా లక్ష్మణ్‌గౌడ్, రంగ జ్యోతీవిశ్వనాథంగౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు కొంత ఈశ్వరయ్య, ఉపాధ్యక్షుడు సతీశ్‌గౌడ్, కార్యదర్శి బండిగారి మహేశ్, నాయకులు మధుసూదన్, మురళి, మల్లేశ్, అశోక్, దర్శన్, నరసింహ పాల్గొన్నారు.

వైన్స్‌షాపుల తనిఖీ

రికార్డులు పరిశీలిస్తున్న ఎక్సైజ్ అధికారులు

ఆలేరురూరల్, ఆగస్టు 24 : ఆలేరు పట్టణంలోని వైన్స్‌లను శనివారం జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్. సైదులు తనిఖీచేశారు. స్టాక్‌కు సంబంధించిన రిజిస్టర్‌ను పరిశీలించారు. నిబంధనల మేరకు వైన్స్‌షాపులను నడపాలని ఆదేశించారు. ఆయన వెంట సీఐ దీపిక, ఎస్ఐ విజయసారథి, సిబ్బంది ఉన్నారు.

జూనియర్ వైద్యురాలి మృతికి సంతాపం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

వైద్యురాలిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

రామన్నపేట, ఆగస్టు 24: కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై లైంగిక దాడి జరిపి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేశ్ డిమాండ్ చేశారు. శనివారం వెల్లంకి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంఘం ఆధ్వర్యంలో వైద్యురాలి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలుగాలని మౌనం పాటించారు. కార్యక్రమంలో నాయకులు పోశబోయిన మల్లేశం, కురుమ మహేందర్, కాకి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి యాదయ్య

గీత కార్మికుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ

రామన్నపేట, ఆగస్టు 24: ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి జారిపడి మృతి చెందిన గీత కార్మికుల కుటుంబాలకు శనివారం బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి యాదయ్య రూ. 25వేల చొప్పున చెక్కులను అందించారు. మండలంలోని సర్నేనిగూడెం గ్రామానికి చెందిన నీల నర్సింహ్మ, కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోయపల్లి మల్లయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు చెక్కులు అందించారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి

డగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి :ఎస్ఐ

మోత్కూరు, ఆగస్టు 24: డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి కోరారు. విఫంచి, అనంతుడు ఫౌండేషన్ వారు రూపొందించిన పోస్టర్లను శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఆవిష్కరించారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు మోత్కూరి శ్రీనివాస్, అనుముల శ్రీనివాస్, దబ్బెట సోంబాబు, జక్కుల గణేశ్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform the general public that **M.Subramanya Chandrasekhar** is the owner of Flat No. 304, M.No. 7-1-414/16/1/304, Third Floor, Siri Towers, Built up area 1000 Sft. with an undivided share of land admeasuring 25 Sq.yds. out of 1136.15 Sq.yds., Plot No. 5, situated at Ameerpet, Hyderabad who acquired the same vide Registered Sale Deed No. 1485/2024, Dated 14-05-2024. The Original Link Document Registered Sale Deed No. 285/1998, Dated 21-02-1998 is lost.

Whosoever has found the above mentioned Original Document and whoever has got any claims or rights over the above mentioned property. Please Contact: J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా మహేశ్వరం, కందుకూరు, ముచ్చర్లలో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు అమ్మబడును. న్యూయార్క్, సింగపూర్‌లా శ్రీశైలం హైవే... Cont: 8008091512.
NT-332632

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూరి: 9182777638

జ్వర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

సూర్యాపేట, ఆగస్టు 24 : గ్రామ పంచాయతీ సిబ్బంది ఇంటింటికి తిరిగి జ్వర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జడ్పీ సీఈఓ అప్పారావుతో కలిసి ఎంపీడీఓలు, ఎంపీఓలతో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. పంచాయతీల్లో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా కార్యదర్శులు బాధ్యత వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో యాంటి లార్వా స్ప్రే, ఫాగింగ్ చేయాలని, ఫాగింగ్ యాంత్రాలకు మరమ్మతులు ఉంటే వెంటనే చేయించి వినియోగంలోకి తేవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు డీఎస్ఆర్ సక్రమంగా చేసే విధంగా ఎంపీఓలు

మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

చూడాలని చెప్పారు. ఓటర్ల జాబితాలో వార్డుల విభజనల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా చూడాలన్నారు. సమావేశంలో డీఎల్‌పీఓ నారాయణరెడ్డి, ఎంపీడీఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

మహిళల కోసం సరికొత్త యూనిట్లు ఏర్పాటు చేయాలి : కలెక్టర్

మహిళల కోసం సరికొత్త యూనిట్లు ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా అధికారులు పని చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సెర్ప్ కార్యక్రమాలపై శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. గ్రామ స్థాయిలో వినూత్నంగా మైక్రో ఎంటర్ ప్రైజెస్ యూనిట్లు ఏర్పాటు చేయాలని కోరారు. వీటి ద్వారా మహిళలకు అదనపు ఆదాయం అందిస్తూ పేదరికాన్ని దూరం చేసే విధంగా చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిసెంబర్ వరకు బ్యాంక్ లింక్ టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ అప్పారావు, ఎంపీడీఓలు, డీపీఎం, ఏపీఎంలు పాల్గొన్నారు.

మట్టపల్లిలో నృసింహుడి కల్యాణం

మఠంపల్లి, ఆగస్టు 24 : మండల పరిధిలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నృసింహుడి నిత్యకల్యాణం శనివారం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

గ్రామీణ సేద్యంపై అగ్రికల్చర్ విద్యార్థుల అధ్యయనం

ఆత్మకూర్.ఎస్, ఆగస్టు 24 : గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్‌కు చెందిన లయోలా అకాడమీ బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు మండలంలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో శనివారం గ్రామీణ వ్యవసాయంపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ స్థితిగతులను తెలుసుకొని పీఆర్ఏ కార్యక్రమం ద్వారా అధ్యయనం జరిపినట్లు కేవీకే గడ్డిపల్లి ప్రోగ్రాం అసిస్టెంట్ ఆకుల నరేశ్ తెలిపారు. వ్యవసాయ అధికారిణి డి.దివ్య గ్రామంలోని రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థులను గ్రామస్తులతో మాట్లాడించి వారి సమస్యలను స్వయంగా తెలుసుకునేలా చేశారు. వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం, వెన్ డయాగ్రామ్‌పై చార్ట్, చిత్రాల రూపంలో ప్రదర్శించి విద్యార్థులతో పాటు రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం శాస్త్రవేత్తలు పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ, గులాబీ రంగు పురుగుల గుర్తింపు, నివారణ, లింగాకర్షక బుట్టలు అమర్చుకునే విధానం గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో బి.వెంకన్న, ఎస్‌కే.మౌలానా, పిచ్చయ్య, దేవేందర్, ఎస్.వెంకన్న, బి.మల్లయ్య, పి.వెంకటయ్య, లింగయ్య, భిక్షం, వ్యవసాయ విద్యార్థులు వివేక్, వీర రాఘవ, ఉమేశ్, భానుతేజ, రాజారావు, దీపక్ పాల్గొన్నారు.

పత్తిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు, రైతులు

వీధుల్లో కుక్కల స్వైర విహారం

నేరేడుచర్ల, ఆగస్టు 24 : మున్సిపాలిటీలోని పలు వీధుల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. రోజు రోజుకు కుక్కల బెడద తీవ్రం కావడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంపులుగా కుక్కలు సంచరిస్తూ దారి వెంట వెళ్లే వారిపై దాడి చేస్తున్నాయని, టూ వీలర్లను వెంబడిస్తున్నాయని ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కుక్కలను చూసి వణికిపోతున్నారు. పట్టణంలోన లైబ్రరీ బజార్‌లో కుక్కలు గుంపులుగా తిరుగుతుండడంతో కాలనీవాసులు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డిని వివరణ కోరగా కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు.

నేరేడుచర్ల పట్టణంలోని గ్రంథాలయం వీధిలో సంచరిస్తున్న కుక్కల గుంపు

సతీశ్ దప్పు బృందానికి జానపద సామ్రాట్ పురస్కారం

నేరేడుచర్ల,(గరిడేపల్లి) ఆగస్టు 24 : గరిడేపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన దప్పు కళాకారుడు అమరవరపు సతీశ్ కళా బృందానికి ప్రతిష్టాత్మక జానపద సామ్రాట్ పురస్కారం అవార్డు లభించినట్లు శనివారం ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలోని గురజాడ కళాక్షేత్రం వేదికగా ఉత్తరాంధ్ర జానపద జాతర -2024 ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమంలో సతీశ్ మహిళా బృందం ప్రదర్శించిన ఒగ్గు డోల్ విన్యాసాలు, దప్పు ప్రదర్శనకు గాను అవార్డు లభించిందన్నారు. రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి అవార్డును అందించినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మునగాల, ఆగస్టు 24 : మండలంలోని ముద్దల చెరువు వద్ద జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కృష్ణపాలెం గ్రామానికి చెందిన మలిరెడ్డి శ్రీనివాస్‌రావు తన కూతురు, అల్లుడుతో కలిసి శుక్రవారం రాత్రి హైదరాబాద్ నుంచి విజయవాడకు కారులో బయల్దేరారు. మండల పరిధిలోని ముద్దుల చెరువు వద్ద ఎన్‌హెచ్ 65పై శ్రీనివాస్‌రావు కారును పక్కకు నిలిపి రోడ్డు దాటి అవతలికి వెళ్లి కాలకృత్యాలు తీర్చుకొని తిరిగి కారు వద్దకు వస్తుండగా హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు అతడిని ఢీకొట్టింది. దీంతో శ్రీనివాస్‌రావు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి అల్లుడు టి.శ్రీహరి చైతన్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

గద్దర్ గాన సంస్మరణ సభను విజయవంతం చేయాలి

బొడ్రాయిబజార్, ఆగస్టు 24 : ఈ నెల 28న జిల్లా కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న గద్దర్ గాన సంస్మరణ సభకు విద్యార్థులు, ఉద్యమకారులు, కళాకారులు, ప్రజలు, యువత పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బారీ అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం 60ఫీట్ల రోడ్డులో సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి నేత మహేశ్, టీఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు వర్రె ఆంజనేయులు, త్రిష, అర్చన, స్నేహ, అఖిల, మల్లిశ్వరి, వీఘ్నేశ్, గాయత్రి, గోపి, మోహన్, అభినవ, చైతన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ టాలెంటెడ్ కిడ్ ఉపాసనకు సన్మానం

నేరేడుచర్ల, ఆగస్టు 24 : రెండున్నరేండ్ల వయస్సులోనే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్, అంతర్జాతీయ సూపర్ టాలెంట్ కిడ్ అవార్డు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, గిన్నిస్ బుక్ రికార్డు పరిశీలనలో ఉన్న శ్రీరంగం ఉపాసనను శనివారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి, ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, యూసుఫ్, బట్టు మధు, శ్రీనివాస్, రంగారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

బొడ్రాయిబజార్, ఆగస్టు 24 : ఈ నెల 27, 28, 29 తేదీల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. స్థానిక ఎంవీఎన్ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు.

బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

చిలుకూరు, ఆగస్టు 24 : బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులను మండల కార్యవర్గ సమావేశంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బేతవోలు గ్రామానికి చెందిన అక్కినపల్లి జానకీరామాచారి, ప్రధాన కార్యదర్శిగా అంబాల రాంబాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ వారిద్దరినీ సన్మానించారు. తమ ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు వారిద్దరు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అహర్నిషలు కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఇంటర్‌లో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు

చివ్వెంల, ఆగస్టు 23 : సూర్యాపేట పట్టణంలో ఫైర్ స్టేషన్ పక్కన గల చివ్వెంలకు చెందిన సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో 2024-25 సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో15, బైపీసీలో10 సీట్లు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపాల్ జీవీ విద్యాసాగర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటి భర్తీ కోసం ఈనెల 28న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులు ఉదయం 10 గంటల వరకు కాలేజీలో కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల(గరిడేపల్లి) ఆగస్టు 24 : గరిడేపల్లి మండలంలోని కల్మల్‌చెర్వు, గానుగబండ సబ్ స్టేషన్‌లలో మరమ్మతులు చేపడుతున్నందున నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ రావిరాల నగేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు సబ్ స్టేషన్లలో కొత్త బ్రేకర్‌లు ఏర్పాటు చేస్తున్నందున వీటి పరిధిలోని గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కరెంట్ నిలపివేయనున్నామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

శివాలయ ఆవరణలో మొక్క నాటుతున్న దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సులోచన

శివాలయంలో దేవాదాయ శాఖ ఏసీ ప్రత్యేక పూజలు

మేళ్లచెర్వు, ఆగస్టు 24 : మండల కేంద్రంలోని స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయాన్ని నల్లగొండ జిల్లా దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సులోచన శనివారం సాయంత్రం సందర్శించారు. ఆమెకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలనంతరం తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆమె ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు.

కారుపల్టీ.. ఇద్దరికి గాయాలు

చివ్వెంల, ఆగస్టు 24 : మండల పరిధిలోని గుంజలూరు శివారులో శనివారం కారు పల్టీ కొట్టి ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు మండలంలోని గుంజలూరు శివారు ఎన్‌హెచ్ 65పై అదుపు తప్పి పల్టీ కొట్టడంతో పూర్తిగా రోడ్డు పక్కకు పడిపోయింది. ఈ ఘటనలో భార్యభర్తలకు స్వల్ప గాయాలు కాగా 108లో సూర్యాపేట జనరల్ దవాఖానకు తరలించారు.

పారిశుధ్య సమస్యను పరిష్కరించాలి

● అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే బాలూనాయక్

గంగానదికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), ఆగస్టు 24: గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నేరేడుగొమ్ము, డిండి, దేవరకొండ మండలాల ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలోఆయన మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని, పరిసరాల పరిశుభ్రతకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం కావడంతో మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని గ్రామపంచాయతీ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓలు డానియేల్, నీలిమ, సరోజ, నాయకులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, హరికృష్ణ, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గంగానదికి పూజలు

చందంపేట : నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామంలోని కృష్ణా పుష్కరాల ఘాట్ సమీపంలోని గంగా సమేత శ్రీ కేదరేశ్వరస్వామి గంగానది హారతిలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొని హారతి ఇచ్చారు. బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాలూ నాయక్, మాజీ ఎంపీటీసీ యుగేందర్‌రెడ్డి, ముక్కమల వెంకటయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, లోకసాని కృష్ణ, బావోజి జీవన్, పాపానాయక్, యాదయ్య పాల్గొన్నారు.

ఎస్టీ బాలికల గురుకుల పాఠశాల తనిఖీ

దేవరకొండరూరల్ : మండలంలోని పెంచికల్‌పహాడ్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే బాలూనాయక్ శుక్రవారం రాత్రి 9 గంటలకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, మెనూ, పరిసరాల పరిశుభ్రత, విద్యపై ఆరా తీసి, పలు విషయాలు తెలుసుకున్నారు. నీటి సమస్య ఉపాధ్యాయులు తెలుపడం,అక్కడి నుంచి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారితో ఫోన్‌లో మాట్లాడి సమస్య వెంటనే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, విద్యార్థులు నాయకులు కొర్ర రాంసింగ్ పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తాం

డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ, ఆగస్టు 24: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.2లక్షలలోపు పంట రుణాలన్నింటినీ మాఫీ చేస్తామని రైతులెవరూ అధైర్య పడవద్దని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3,37,779 మందికి రూ.2,810 కోట్ల రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధిక రుణమాఫీలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల, కొందరు రైతుల ఆధార్‌కార్డు, రేషన్‌కార్డుల్లో తప్పులు ఉన్నందున కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, వాటిని సరి చేసి రుణమాఫీ అందచేస్తామన్నారు. కేంద్ర సహకార బ్యాంకుల ద్వారా గతంలో లక్ష రూపాయల వరకు రుణాలు ఇచ్చారని, దాన్ని లక్షన్నర వరకు పెంచామన్నారు. ఈ సీజన్‌లో రూ.90 కోట్ల రుణాలు అందించేందుకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొత్తగా 11 కేంద్ర సహకార బ్యాంకులను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను పంపించామన్నారు. నాయకులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, చలపతిరావు, శ్రీనివాస్, గౌస్ పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని పండుగ చేయాలి : డాక్టర్ షేక్ ఎన్.మీరా

ట్రాక్టర్‌తో డ్రమ్ సీడర్‌ను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

త్రిపురారం, ఆగస్టు 24: వ్యవసాయాన్ని పండుగలా చేసుకోవాలని డైరెక్టర్ ఏపీఏ ఆర్ఐ ఐసీఏఆర్ సీఆర్ఐడీఏ డాక్టర్ షేక్ ఎన్.మీరా అన్నారు. శనివారం మండలంలోని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో భారతీయ వరి పరిశోధన స్థానం ఎస్‌బీహెచ్ సౌజన్యంతో నేరుగా వరి సాగు విత్తే పద్ధతిపై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం కేవీకేలో నూతనంగా వచ్చిన ట్రాక్టర్‌ను ప్రారంభించి ట్రాక్టర్ సహాయంతో నడిచే డ్రమ్ సీడర్, వెదజల్లే పద్ధతులపై రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. రైతులకు అర్థమయ్యే రీతిలో కరపత్రాలను విడుదల చేశారు. కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.మల్లారెడ్డి, రాజేందర్‌నగర్ అసిస్టెంట్ డైరెక్టర్ సుమాలినిదేవి, అఖిలభారత వ్యవసాయ స్థానం శాస్త్రవేత్త మహేంద్రకుమార్, పాలెం అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.పుండరికాక్షుడు, ఎస్‌బీహెచ్ మేనేజర్ హరిప్రసాద్, వ్యవసాయ విశ్వవిద్యాలయం అధిపతి ఎం. లింగయ్య, శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, పల్లవి, రాములమ్మ, రైతులు పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వ చేసిన మద్యం పట్టివేత

మిర్యాలగూడ, ఆగస్టు 24 : మండలంలోని వెంకటాద్రిపాలెంలోని లారీ అసోసియేషన్ పక్కన ఓ టీస్టాల్‌లో అక్రమంగా నిల్వ చేసిన మద్యం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రూరల్ ఎస్ఐ నరేశ్ లారీ అసోసియేషన్ పక్కన ఉన్న రాము టీస్టాల్‌లో శుక్రవారం రాత్రి 12గంటల సమయంలో తనిఖీలు చేపట్టగా 8 కింగ్ ఫిషర్ స్ట్రాంగ్ బీర్లు, 69 కింగ్ ఫిషర్ లైట్ బీర్లు, 6 బడ్‌వైజర్ బీర్లు, 8 హాయ్ వార్డ్స్-5000 బీర్లు బస్తాలో ఉంచి ఖాళీ బస్తాలో దాచి పెట్టగా స్వాధీనం చేసుతతతకున్నట్లు చెప్పారు.నిందితుడు రమావత్ అశోక్‌పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.